క్లుప్తంగా

జిల్లా ఇన్‌చార్జ్ డీఎఫ్ఓ బాధ్యతల స్వీకరణ



కాళోజీ సెంటర్: వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ డీఎఫ్ఓగా హనుమకొండ డీఎఫ్ఓ బి.లావణ్య(ఐఎఫ్ఎస్)కు అదనపు బాధ్యతలు అప్పగించారు. శనివారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా కలెక్టర్ ప్రావీణ్యను కలిసి మొక్క అందజేశారు.

ప్రత్యేక ఓటరు నమోదు క్యాంప్

హసన్‌పర్తి: ఈనెల 27, వచ్చే నెల 2, 3వ తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంప్ నిర్వహించనున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ రహీం తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ వరకు 18 ఏళ్లు నిండే వారందరూ ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ఓటర్ చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



నయీంనగర్: వరంగల్ కేంద్రంగా స్థానిక దర్శకుడు నంగునూరి నాగరాజు నిర్మించిన సందేశాత్మక చిత్రం 'ఓటర్' పోస్టర్‌ను చిత్ర యూనిట్ హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా దర్శకుడు నాగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో సగటు మనిషి దేశ పురోగతి కోసం ఏవిధంగా ముందుకు సాగాలనే కథాంశంతో సెప్టెంబర్ మొదటి వారంలో చిత్రం రాబోతోందని వివరించారు. ఈ చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. చిత్ర యూనిట్ సభ్యులు వంశీకృష్ణ, వేణు, రాజేష్, నారాయణ, నీరజ, పాషా, రంజిత్, సాయి చరణ్ పాల్గొన్నారు.

రిపోర్టర్ వేధిస్తున్నాడని ఫిర్యాదు

వరంగల్: ఓ ఆన్‌లైన్ పేపర్‌కు చెందిన రిపోర్టర్.. తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నాడని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు మార్కెట్ కార్యదర్శి బీవీ.రాహుల్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. అతడిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అన్నివర్గాలకు అండగా..

వరంగల్: రాష్ట్రంలోని అన్ని మార్కెట్లలోని అన్ని వర్గాలకు చెందిన ఉద్యోగులకు రాష్ట్ర నాయకుడు చిలక నర్సింహారెడ్డి అండగా ఉన్నారని వరంగల్ యూనిట్ సంయుక్త కార్యదర్శి ముడిదె శివకుమార్ అన్నారు. నర్సింహారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మార్కెట్ ప్రధాన కార్యాలయంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బీవీ.రాహుల్ శనివారం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్లు శ్రీనివాసరాజు, కృష్ణ మీనన్‌రావు, వినయ్, లక్ష్మీనారాయణ, నర్సింహ, సాగర్, గంగాధర్, మురళి, వెంకన్న, కుమార స్వామి, వివేక్, కన్నయ్య, సెక్యూరిటీ గార్డులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

దప్పు శ్రీనుకు సన్మానం

కాజీపేట: ప్రపంచ జానపద దినోత్సవ సంబరాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దప్పు శ్రీనును కాజీపేట ట్రాఫిక్ ఎస్సై రావెళ్ల రామారావు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మూగయ్య, రజిత, రమేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

కాజీపేట రూరల్: కాజీపేట 47వ డివిజన్ ఇంపీరియల్ కాలనీలో పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం అర్చకుడు రామకృష్ణ శర్మ, వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య శనివారం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని మాట్లాడారు. అన్ని మతాలు, కులాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. కార్పొరేటర్లు దాస్యం అభినవ్ భాస్కర్, సంకు నర్సింగరావు, కాలనీ సెక్రటరీ బొట్టు రాజు, దువ్వ కనక రాజు, తండమల్ల వేణు, ప్రసాద్, రాజేశ్వర్ రావు, భిక్షపతి, రంగయ్య, నార్లగిరి రమేష్, గబ్బెట శ్రీనివాస్, సోని, మర్యాల కృష్ణ, సిరిల్ లారెన్స్, మైలారం శంకర్, కోండ్ర శంకర్, పప్పుల గోవర్ధన్, నెలికంటి కుమార్, జెర్రిపోతుల వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిక్కిన హత్య నిందితులు?

ఖిలా వరంగల్: వరంగల్‌లోని కరీమాబాద్ ఎస్ఆర్ఆర్‌తోటలో ఈనెల 23న ఉదయం నాముతాబాజీ రాంచందర్ హత్యకేసులో ఇద్దరు నిందితులు శనివారం పోలీసులు చిక్కినట్లు తెలిసింది. వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ ఆదేశాల మేరకు మిల్స్‌కాలనీ, టాస్క్‌ఫోర్స్, ఐటీ పోలీసుల అధికారుల ఆధ్వర్యంలో నిందితుల ఆచూకీ కోసం గాలింపు చేపడుతున్న విషయం తెలిసిందే. విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం మధ్యాహ్నం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ సమీపంలోని ఓ గ్రామంలో తన ఇంట్లోనే తలదాచుకున్న ప్రధాన నిందితుడు, ఆసిఫాబాద్‌లోని తన ఇంట్లోనే ఉన్న మరో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ద్విచక్రవాహనాన్ని స్వాధీన పర్చుకుని నిందితులిద్దరిని వరంగల్‌కు తరలించినట్లు తెలిసింది. ఈ కేసులో హత్యకు గురైన రాంచందర్ కుమారుడు నాముతాబాజీ త్రిలోక్‌కు స్వయానా బావ మరిదే ప్రధాన నిందితుడని తెలుస్తోంది.

మానవతామూర్తి మదర్ థెరిస్సా



కాజీపేట: మదర్ థెరిస్సా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న చీఫ్ విప్ వినయ్‌భాస్కర్‌తో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు



హన్మకొండ: మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు



మడికొండ: సరుకులు అందజేస్తున్న జయరాజ్

కాజీపేట: మానవతామూర్తి మదర్ థెరిస్సా అని పలువురు కొనియాడారు. ఆమె 113వ జయంతి వేడుకలను నగరవ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు. సామాజిక సేవకురాలు థెరిస్సా విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆమె సేవలను కొనియాడారు. కాజీపేట 61వ డివిజన్ ఫాతిమానగర్ చౌరస్తాలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం ప్రారంభించారు. బిషప్ హౌస్ నుంచి మదర్ థెరిస్సా విగ్రహం వరకు క్రైస్తవులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మదర్ థెరిస్సా విగ్రహానికి చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్, కెథడల్ చర్చి విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలకంటి రాములు, అభినవ్‌భాస్కర్, విజయ్‌భాస్కర్ రాజ్‌మోహన్‌రావు, మత్యాస్‌రెడ్డి, పూల్లూరు సుధాకర్, కుసుమ మోహన్‌రెడ్డి, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా ఆశయాలు కొనసాగించాలి

హన్మకొండ: మదర్ థెరిస్సా ఆశయాలు కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. హనుమకొండ హనుమాన్‌నగర్ -1లో మదర్ థెరిస్సా జయంతిని శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కాలనీవాసులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆమె సేవలను కొనియారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, కుమార్ రెడ్డి, సిరిమల్లె ప్రవీణ్, శ్రీనివాస్, చిర్ర శ్రవణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, రవికిరణ్, సురేష్, గణేష్ పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

రామన్నపేట: వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని పలు దేవాలయాల వద్ద యాచకులు, అనాథలకు శనివారం ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేశంలోనే భిక్షాటనను నిర్మూలించడానికి వృద్ధులు, పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా డేకేర్ సెంటర్లను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో శ్రవణ్, రమేష్, శ్రీను, రమేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు సరుకుల అందజేత

మడికొండ: మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా మడికొండ గ్రామానికి చెందిన సల్ల కమలమ్మ అనే వృద్ధురాలికి నెలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలను హెడ్ కానిస్టేబుల్ జయరాజ్ అందజేశారు. అభాగ్యులకు దాతలు చేతనైన సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి



సిబ్బందితో సమీక్షిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

కాజీపేట: భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో 18 ఏళ్ల వయస్సు నిండిన ప్రతీవ్యక్తి ఓటరుగా నమోదయ్యేలా అధికారులకు తగు చర్యలు చేపట్టాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం, జిల్లా అధికారులతో కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితాలో దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లను గుర్తించాలని సూచించారు. ఆదివాసీ తెగలో పీవీటీజీ కులాల్లో వయస్సు, అర్హత కలిగిన వారందరిని ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్, ఆర్డీఓలు రమేష్ కుమార్, శ్రీనివాసులు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

స్పెషల్ క్యాంపెయిన్

కేయూ క్యాంపస్: ఓటరు నమోదు సవరణకు స్పెషల్ క్యాంపెయిన్ డేలో భాగంగా హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం సందర్శించారు. బీఎల్ఓలో వచ్చిన దరఖాస్తులను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలి



వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య, ఆర్‌ఓలు

కరీమాబాద్: ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా రూపకల్పన ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. ఎన్నికల అధికారులతో కలిసి శనివారం ఆయన జిల్లాలకు చెందిన ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారుల వద్ద ఫారం 6, 7, 8 దరఖాస్తులను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట ఆర్‌ఓలు రిజ్వాన్ బాషా, అశ్వినీతానాజీ వాకడే, ఆర్డీఓ వాసుచంద్ర తదితరులు పాల్గొన్నారు. వరంగల్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్, ఇండియన్ పబ్లిక్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేశారు.

ఉన్నతి శిక్షణకు ఎస్ఏలు హాజరుకావాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ అబ్దుల్‌హై

విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాలో ఈనెల 29 నుంచి స్కూల్ అసిస్టెంట్లకు జరగనున్న ఉన్నతి కార్యక్రమానికి అందరూ హాజరుకావాల్సిందేనని డీఈఓ ఎండీ అబ్దుల్‌హై స్పష్టం చేశారు. ఉన్నతి లక్ష్య కార్యక్రమ శిక్షణపై కోర్సు డైరెక్టర్లు, రిసోర్స్‌పర్సన్లతో శనివారం ఆయన తన కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీల, తెలంగాణ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉన్నతి- లక్ష్య కార్యక్రమంపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏడు శిక్షణ కేంద్రాలను సబ్జెక్టుల వారీగా గుర్తించామన్నారు. మొదటి దశ ఈ నెల 29, 30, వచ్చే నెల ఒకటవ తేదీల్లో ఉంటుందన్నారు. ఏ ఉపాధ్యాయుడికి కూడా శిక్షణనుంచి మినహాయింపు లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, బి.మనోజ్ , వై.సత్యనారాయణ, ఎం.పట్టాభి, విజయలక్ష్మి, అనురాధ, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తొలిమెట్టు సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

తొలిమెట్టు సర్వేను సమగ్రంగా సక్రమంగా నిర్వహించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఎస్‌సీఈఆర్‌టీ ప్రొఫెసర్ రవికాంతారావు కోరారు. హనుమకొండ జిల్లాలో ఈ నెల 28 ,29 ,30 తేదీల్లో నిర్వహించబోయే సర్వే శిక్షణ శిబిరం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టిసింగ్ హైస్కూల్‌లో కొనసాగుతుంది. శనివారం శిబిరంలో ఆయన మాట్లాడారు. సర్వే అంశాలను శిక్షణార్థులకు వివరించారు.

నగరంలో నేడు

నేడు నృత్య ప్రవంతి వార్షికోత్సవం

హన్మకొండ కల్చరల్: రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నృత్య ప్రవంతి కూచిపూడి నృత్య కళాక్షేత్రం 31వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు కళాక్షేత్రం నిర్వాహకురాలు, నృత్య గురువు తాదూరి రేణుక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు హనుమకొండ అంబేడ్కర్ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.

మున్నూరు కాపుల ప్లీనరీ

హన్మకొండ చౌరస్తా: హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో ఈనెల 27వ తేదీన జరగనున్న మున్నూరుకాపుల రాష్ట్ర ప్లీనరీకి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్నూరుకాపు కుల బాంధవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పెంటయ్య, పశ్చిమ నియోజకవర్గ కోర్డినేటర్ రవి శనివారం ఓ ప్రకటనలో కోరారు. సమావేశంలో మున్నూరుకాపు రాజకీయ, ఆర్థిక అభ్యున్నతి కీలక అంశాలపై పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.

టీటీడీలో శ్రీనివాస కల్యాణం

హన్మకొండ కల్చరల్: అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ, అన్నమయ్య సాహితీ కళా వికాస పరిషత్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి, పద్మావతి సమేత శ్రీనివాసుడి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు సూత్రపు అభిషేక్ ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం కల్యాణం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

వీర జవాన్ల సేవలు వెలకట్టలేనివి



జవాన్లను సన్మానిస్తున్న అధ్యాపకులు

ఖిలా వరంగల్: వీర జవాన్లకు వందన కార్యక్రమాన్ని వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరంగల్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వీర జవాన్ల సేవలు అమోఘమని కొనియాడారు. వారు తమ ప్రాణాలను లెక్కచేయకుండా దేశ ప్రజలను నిత్యం కంటికి రెప్పలా కాపాడుతున్నారని ప్రశంసించారు. అనంతరం ఇండియన్ ఆర్మీలో సేవలందించిన బొల్లెపెల్లి రాజు, అశోక్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి వాల్యానాయక్, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రహీమొద్దీన్, సోమయ్య, సుధాకర్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

కార్మికులకు కిట్ల పంపిణీ

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ 8వ డివిజన్‌లోని కుమార్‌పల్లిలోని పారిశుద్ధ్య కార్మికులకు రికార్డు సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో శానిటేషన్ కిట్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మీకుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. శానిటేషన్ జవాన్ రామును సన్మానించారు. సొసైటీ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత, సంస్థ అధ్యక్షుడు సతీష్, బాధ్యులు రమేష్, సామాజికవేత్త శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎల్బీ కళాశాలలో ఎన్‌సీసీ కేడెట్ల ఎంపిక



రాత పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులు

రామన్నపేట: వరంగల్ ములుగు రోడ్డులోని లాల్ బహదూర్ కళాశాలలో తెలంగాణ 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో 2023 -24వ సంవత్సరానికి ఎన్‌సీసీకి 81 నూతన కేడెట్ల ఎంపిక ప్రక్రియను చేపట్టినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు తెలిపారు. ఆర్మీ నిబంధనల ప్రకారం విద్యార్థుల ప్రతిభ, భౌతిక, రాత పరీక్షల ఆధారంగా కేడెట్ల మెరిట్ లిస్టును ప్రకటించనున్నట్లు చెప్పారు. ఎంపిక ప్రకియను 10వ తెలంగాణ బెటాలియయన్ కమాండింగ్ అధికారి కల్నల్ అజయ్, ఇద్దరు జూనియర్ కమిషనర్ అధికారులు, ముగ్గురు ఎన్సీఈఓలు, ఆర్మీ సిబ్బంది పర్యవేక్షించారని వివరించారు. ఎన్‌సీసీతో అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ ఎం.సదానందం, జూనియర్ కమిషన్ అధికారి సారస్య, సందీప్‌పటేల్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఎస్సై రవికిరణ్

కాజీపేట అర్బన్: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని సుబేదారి ఎస్సై రవికిరణ్ అన్నారు. న్యూశాయంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీస్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, అసాంఘిక కార్యక్రమాలపై శనివారం ఏర్పాటు చేసిన సదస్సులో ఎస్సై మాట్లాడారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, మత్తు వంటి పదార్థాలకు యువత బానిస కావొద్దని అన్నారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎం ఎస్ఎంఎం.స్వామి, ఏఎస్సై రాజయ్య, హెచ్‌సీ సాంబయ్య, సారంగపాణి, ఉపాధ్యాయులు రవీందర్ రాజు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దాతల ఆర్థిక చేయూత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు



కమల్‌కు ఆర్థిక సాయం చేస్తున్న మనోహర్, ప్రతినిధులు

కాశిబుగ్గ: బాసర ఐఐటీలో సీటు సాధించిన కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి)కు చెందిన బుడిమే అక్షిత తల్లిదండ్రులకు వీఏకే ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. గుడిబడిలో శనివారం జరిగిన కార్యక్రమంలో రూ.20 వేల విలువగల చెక్కును విద్యార్థిని తల్లిదండ్రులు శ్రీవిద్య - చంద్రమౌళిలకు యూపీ బీజేపీ ఎమ్మెల్యే సంజయ్ అగర్వాల్, బీజేపీ నేత డాక్టర్ వన్నాల వెంకటరమణ చేతుల మీదుగా ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కుంట రవికుమార్, బీజేపీ నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఆడెపు వెంకటేష్, సుతారి గోపి, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, రజనీష్, గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థికి సాయం

కేయూ క్యాంపస్: మెడిసిన్‌లో సీటు సాధించిన నిరుపేద విద్యార్థి సంద్రు కమల్‌కు కాకతీయ యూనివర్సిటీలోని పాలకమండలి సభ్యుడు ప్రొఫెసర్ మనోహర్ ఆధ్వర్యంలో మహా ఆదిసేవా సమితి తరపున రూ.15 వేలను యూనివర్సిటీలో శనివారం అందించారు. వరంగల్ శివనగర్‌కు చెందిన సంద్రు కమల్ ఎంబీబీఎస్‌లో సీటు సాధించాడు. కార్యక్రమంలో డాక్టర్ సదానందం, డాక్టర్ ఇషాక్‌ప్రసాద్, డాక్టర్ సంకినేని వెంకట్ పాల్గొన్నారు.

పేదల ఉన్నతికి పరితపించిన గద్దర్



గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న ఆయా సంఘాల నాయకులు

హన్మకొండ: పేదల ఉన్నతి కోసం ప్రజాయుద్ధ నౌక గద్దర్ పరితపించారని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ శాఖ కార్యదర్శి బక్క దానయ్య కొనియాడారు. హనుమకొండ ఆర్టీసీ కాలనీలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో గద్దర్ సంస్మరణ సమావేశం శనివారం జరిగింది. ముందుగా గద్దర్ చిత్రపటానికి ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ శాఖ కార్యదర్శి బక్క దానయ్య, ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బక్క దానయ్య, ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం కోసం గద్దర్ జీవితాంతం పోరాటం చేశారని గుర్తుచేశారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు రౌతు రమేష్ కుమార్, బొమ్మల అంబేడ్కర్, సురేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

డీఐఈఓపై చర్య తీసుకోవాలి

విద్యారణ్యపురి: హనుమకొండలో అనుమతిలేని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డీఐఈఓ గోపాల్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆయన పట్టించుకోకుండా ఆయా కళాశాలల యజమాన్యాలకే వత్తాసు పలుకుతున్నారని ఏబీవీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ విమర్శించారు. ఈక్రమంలో ఆయనపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో నరేష్ మాట్లాడుతూ అనుమతిలేని కళాశాలలు కొనసాగుతున్నా డీఐఈఓ చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. సమావేశంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు ప్రశాంత్, సిద్దు, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

మడికొండ: మడికొండలోని పెద్ద చెరువు కట్ట మైసమ్మ ఆలయ పునర్నిర్మాణానికి అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధనచార్యుల మంత్రోచ్ఛరణల మధ్య కులసంఘం పెద్దలు శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దువ్వ నవీన్, గౌరవ అధ్యక్షుడు దువ్వ కొంరయ్య, దువ్వ కట్టయ్య, దువ్వ శ్రీకాంత్, నర్ర దుర్గయ్య, కుక్కల దేవరాజ్, కొలిపాక కుమారస్వామి, కులసంఘం పెద్దలు పాల్గొన్నారు.

అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

హసన్‌పర్తి: కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపునకు ప్రతీఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ నాయకుడు చుంచు రవి పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండలంలోని అన్నాసాగరం, మడిపల్లి, దేవన్నపేట, జయగిరి గ్రామాల్లో శనివారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అనంతరం, ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందిన సందెల చందర్ కుటుంబానికి చుంచు రవి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిర్ర సుమలత, నాయకులు కాషబోయిన దూడయ్య, విజయ్, నాగరాజు, కలకోటి సుధాకర్, కోర్నెల్, బుచ్చిరెడ్డి, సత్యం, భిక్షపతి పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు


కాశిబుగ్గ: శ్రావణ శనివారం, మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీ విశ్వేశరుడికి రుద్రాభిషేకం నిర్వహించి, ఆలయ యాగశాలలో చండీహోమం చేశారు. పూజా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ఓరుగంటి కొమురయ్య, బొమ్మగాని కృష్ణమూర్తి, దయాసాగర్, రాజు, నీల్‌కుమార్, ఉమాశంకర్, డాక్టర్ గోనె జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురిలో వేంకటేశ్వరుడికి ఊంజల్ సేవ

కాజీపేట: చైతన్యపురి కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గోదాదేవి శ్రీదేవి సమేత శ్రీనివాసుడి ఉత్సవ విగ్రహాలకు భక్తులు ఊంజల్ సేవను శనివారం నిర్వహించారు.

వృద్ధుడి అదృశ్యం

హసన్‌పర్తి: నగరంలోని గుండ్లసింగారం గ్రామానికి చెందిన ఓ వృద్ధుడు అదృశ్యమయ్యాడు. కాకతీయ యూనివర్సిటీ పోలీసుల కథనం ప్రకారం ఆకుతోట ఉప్పలయ్య (62) శుక్రవారం ఇంటి నుంచి బయటి వెళ్లి మళ్లీ తిరిగి ఇంటికి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.



బ్యాటరీల చోరీ

హసన్‌పర్తి: వడ్డెపల్లి చర్చి సమీపంలోని ఏటీఎం సెంటర్ నుంచి బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. ఈ విషయంపై సూపర్‌వైజర్ మైనాల నరేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చోరీకి గురైన బ్యాటరీల విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందన్నారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కాకతీయ యూనివర్సిటీ పోలీసులు తెలిపారు.

శ్రీభువనేశ్వరి ట్రస్ట్ చైర్మన్‌కు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న మోత్కూరి రాము

హన్మకొండ కల్చరల్: హనుమకొండకు చెందిన శ్రీభువనేశ్వరి మాత చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మోత్కూరి రాముకు సేవా భూషణ్ పురస్కారాన్ని హైదరాబాద్ మోహన్ ట్రస్ట్ నిర్వాహకులు అందజేశారు. హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో మోత్కూరి రామును ప్రముఖ జ్యోతిష్య పండితుడు దైవజ్ఞశర్మ, మాజీ మంత్రి, టీఎస్ఐడీసీ చైర్మన్ సముద్రాల వేణుగోపాల చారి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, హైకోర్టు న్యాయవాది దేవేందర్, బాల శ్రీనివాస్, మోహన్ ట్రస్ట్ చైర్మన్ మోహన్ సన్మానించి పురస్కారం అందజేశారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

కాశిబుగ్గ: రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని యూపీలోని బరేలీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజయ్ అగర్వాల్ అన్నారు. ఆనంద్ అన్న యువసేన ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యదర్శి పైర్ల ఆనంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాశిబుగ్గ శివాలయం సమీపంలో శనివారం రక్తదానం శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, గంట రవికుమార్, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రఘునారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

న్యూశాయంపేట: 36వ డివిజన్‌లోని భక్తాంజనేయ హనుమాన్ దేవాలయంలో బరేలీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి సన్మానించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9505507575
9010299096 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO): 9032782191 (కాజీపేట)